ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నిబద్ధతతో పని చేస్తూ తమ జీవితాన్ని తరగతి గదులకు అంకితం చేస్తున్న ఉపాధ్యాయులను సత్కరించాలనే సంకల్పంతో పడాల చారిటబుల్ ట్రస్ట్ **'జిల్లా స్థాయి సద్గురు పురస్కారం'** అనే ప్రాజెక్ట్ చేపట్టడం జరిగిందని సంస్థ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా 2014-15 సంవత్సరానికి గాను జిల్లా మొత్తం మీద 25 మందిని ఎంపిక చేసి, వీరందరినీ ఫిబ్రవరి 14 శనివారం ఉదయం J.N.T.U అలూమ్ని ఆడిటోరియం లో పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ పురస్కార ప్రయత్నాన్ని, ప్రయాణాన్ని ఒక మంచి పుస్తక రూపంలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో **శ్రీ వాడ్రేవు వీరభద్రుడు** గారి ముందు మాటతో **"పిల్లలకే 'మా' హృదయం అంకితం"** అనే పేరుతో ఒక పుస్తకం అచ్చయింది. ఈ పుస్తకం **ముఖ్య అతిథి, DRDA ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ. మల్లిబాబు** గారి చేతుల మీదుగా మే 2 (శనివారం) నాడు స్థానిక గాంధీ భవన్ లో ఆవిష్కరించబడింది.

**ముఖ్య అతిథులు శ్రీ. మల్లిబాబు గారు (ప్రాజెక్ట్ డైరెక్టర్, DRDA) మాట్లాడుతూ అనేక ప్రతికూల పరిస్థితుల మధ్య ఉన్న మన విద్యా వ్యవస్థ లో ఇటువంటి మంచి ఉపాధ్యాయులను గుర్తించి, సన్మానించి, దానిని ఒక పుస్తక రూపం లోనికి తీసుకురావడం చాల మంచి ప్రయత్నం అని కొనియాడారు.**

**విశిష్ట అతిథులు శ్రీ. సి. సూర్యనారాయణ గారు (అధ్యక్షులు , రామకృష్ణ సేవా సమితి కాకినాడ ) మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విలువలు బోధించాలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆ దిశగా ఉపాధ్యాయులు అడుగు వెయ్యాలని అర్ధించారు.**

**మరొక విశిష్ట అతిథి శ్రీ. ఆర్. ఆదినారాయణ రావు (వైస్ ప్రెసిడెంట్, భాగవతుల చారిటబుల్ ట్రస్ట్, యలమంచిలి) మాట్లాడుతూ తన జీవితంలో చేపట్టిన ఎన్నెన్నో కార్యక్రమాల్లో పాఠశాల విద్య గురించి చేపట్టిన కార్యక్రమాలకు వచ్చిన స్పందన, ప్రతిఫలం మరే ఇతర కార్యక్రమానికి రాలేదని అన్నారు.**

**ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ రచయిత్రి, కథకురాలు శ్రీమతి. వాడ్రేవు వీరలక్ష్మి దేవి గారు మాట్లాడుతూ ఇటువంటి మంచి పుస్తకాలకు ప్రతి ఉపాధ్యాయుడినీ ప్రభావితం చేసే శక్తి ఉంటుందని, అన్ని ప్రభుత్వ పాఠశాల లోనూ ఈ పుస్తకం ఉండేలా చూడాలని సూచించారు.**

ఈ కార్యక్రమంలో క్రియ, పడాల చారిటబుల్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ పురస్కారం గురించి మరిన్ని వివరాలకి సంస్థ వెబ్ సైట్ లో చూడవచ్చు www.padalacharitabletrust.org/project-sadguru